జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 19-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 541 పేజీలు: 4 వెల : రూ.7

# కొత్తూరులో.. తెలుగు తమ్ముళ్ల.. కుమ్ములాట!





* ఎంఎంఎస్ అధ్యక్ష ఎన్నికల్లో ఉద్రిక్తత * తన్నుకున్న టీడీపీ శ్రేణులు * తీవ్ర ఉద్రిక్తల నడుమ మరోసారి వాయిదా పడిన ఎన్నికలు * రెండు వర్గాల మధ్య సయోధ్య కుదర్చడంలో ఎమ్మెల్యే విఫలం * రోజురోజుకూ పెరుగుతున్న కొత్తూరు మండల నాయకుల వర్గపోరు * కొత్తూరు మండలంలో పాతాళానికి పడిపోతున్న టీడీపీ గ్రాఫ్ * ఆందోళనలో టీడీపీ శ్రేణులు

**కొత్తూరు, డిసెంబర్ 18 (వార్త):** కొత్తూరు మండలంలోని తెలుగుదేశం పార్టీలో అంతర్గత కలహాలు మరోసారి రచ్చకెక్కాయి. గురువారం మల్టీ పర్పస్ కోఆపరేటివ్ సొసైటీ (ఎంఎంఎస్) అధ్యక్ష ఎన్నికలు సందర్భంగా ఇరువర్గాల మధ్య జరిగిన వాగ్వాదం చివరికి కొట్టుకునే వరకు వచ్చింది. అరుపులు, కేకలు వేసుకోవడంతో ఎవరేం మాట్లాడుతున్నారో తెలియక గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసుల సమక్షంలోనే తెలుగుతమ్ముళ్లు తన్నుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను సర్దిచెప్పినా ఇరువర్గాలు శాంతించలేదు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఎంఎంఎస్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ఒకటే మాట, ఒకటే బాటగా ఉన్న తెలుగుతమ్ముళ్లు నేడు రెండు వర్గాలుగా మారి ఎవరికి వారు యమునా తీరుగా మారిపోయారు. మామిడి గోవిందరావు ఎమ్మెల్యే అయిన తర్వాత కొత్తూరు మండలంలో వర్గపోరు మరీ ఎక్కువైందన్న ఆ పార్టీ నేతలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. వర్గపోరును అడ్డుకునే వారు లేకపోవడంతో పార్టీ నేతలు వేర్వేరు కుంపట్లు పెట్టుకోవడంతో వారి మధ్య కార్యకర్తలు నలికిపోతున్నారు. ముందుకెళితే నుయ్యి.. వెనక్కువస్తే గొయ్యి అన్న చందంగా వారి పరిస్థితి మారింది. రెండు వర్గాల మధ్య సయోధ్య కుదర్చకపోతే రానున్న రోజుల్లో టీడీపీ గ్రాఫ్ పూర్తిగా పడిపోయే దుస్థితి ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయం కష్టమని పేర్కొంటున్నారు.



## హరిపురం సీహెచ్‌సీ సిబ్బంది.. నిలువు దోపిడీ

* దళిత కుటుంబానికి వేధింపులు
* పాప పుట్టిందని రూ.1200లు వసూలు
* డబ్బులు ఇచ్చేవరకూ అందని వైద్యసేవలు
* సిబ్బంది తీరుపై వెల్లువెత్తిన విమర్శలు






**మందస, డిసెంబరు 18(వార్త):** అదో ప్రభుత్వాసుపత్రి.. పేదలకు వైద్యం ఉచితంగా అందివ్వాలి.. ప్రభుత్వ ఆశయం కూడా ఇదే.. కానీ, కొంతమంది సిబ్బంది ఆ ఆసుపత్రికి చెడ్డపేరు తీసుకువస్తున్నారు. పేదలు, దళితులు, గిరిజనులనే తేడా లేకుండా ముక్కుపిండీ మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. దళిత, పేద కుటుంబం వద్ద బలవంతంగా డబ్బులు తీసుకుని మరీ.. వేధించారు. వివరాలిలా ఉన్నాయి. మందస మండలంలోని సిద్ధిగాం పంచాయతీ, శ్రీరాంపురం గ్రామానికి చెందిన ఓ దళిత మహిళకు పురిటినొప్పులు వచ్చాయి. హుటాహుటిన హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. అదృష్టవశాత్తూ సర్జరీ లేకుండానే ఆమె పండంటి పాపకు జన్మనిచ్చింది. మరో రెండు రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచాలని వైద్యులు చెప్పడంతో ఆమె కు సిబ్బంది వైద్యసేవలు అందజేస్తున్నారు. కాగా.. ఆడపిల్ల పుట్టిందని, డబ్బులు కావాలని సిబ్బంది డిమాండ్ చేశారు. తాము పేద దళితులమని, డ్రైవింగ్ చేసుకుంటూ జీవిస్తున్నామని చెప్పినప్పటికీ, సిబ్బంది వినలేదు. ఆ మహిళ భర్తకు చెప్పడంతో తన వద్ద డబ్బుల్లేవని, ఎంతో కష్టంగా బతుకుతున్నామని చెప్పినప్పటికీ, వినలేదు. దీంతో ఆయన తెలిసిన వారి నుంచి ముందుగా 500 రూపాయలు ఓ ఉద్యోగికి ఫోన్‌పే చేశాడు. చాలదని, ఇది అందరికీ వెళ్తుందని.. చెప్పడంతో మరో 500 రూపాయలు అందజేశాడు. ఇంకా డబ్బులు కావాలని సిబ్బంది డిమాండ్ చేశారు. నాలుగు రోజులు కావడంతో చేతికి పెట్టిన ఇంజక్షన్ తీయమని, ఇబ్బందిగా ఉందని చెప్పినప్పటికీ.. డబ్బు అందకపోవడంతో తీయలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. మరో రెండు వందలు కూడా చెల్లించానని, ఇంత దారుణమైన పరిస్థితి ఎదుర్కొంటానని ఊహించలేదని వారు కన్నీటి పర్యవంతమయ్యారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కానివ్వకుండా చూడాలని కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## వివాదంలో ప్రభుత్వ భూమి

* పరిష్కారం చూపాలంటున్న బాధితులు
* చేతులెత్తిసిన రెవెన్యూ అధికారులు

**పలాస, డిసెంబరు 18 (వార్త):** పలాస సమీప కోసంగిపురం కూడలిలో పాత జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూమి విషయం వివాదం నెలకొంది. బొడ్డపాడు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 67లో ఉన్న ప్రభుత్వ భూమి వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. 198 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా అందులో 150 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం సుడాకు అప్పగించి ప్రభుత్వ లే అవుట్‌గా అభివృద్ధి చేస్తుంది. మిగిలిన భూమి అసైన్డ్‌గా మార్చి కొంతమందికి రెవెన్యూ అధికారులు గతంలో పట్టాలు ఇచ్చారు. ఇటీవల ఐదు ఎకరాలకు సంబంధించి కాశీబుగ్గకు చెందిన ఓ వ్యాపారి తదితరులు, చదును చేసి పెన్సింగ్ వేస్తుండగా తమకు ఈ సర్వే నెంబర్‌లో తనకు కూడా నాలుగు సెంట్లు ఆరు సెంట్లు ఉన్నాయని, కాశీబుగ్గకు చెందిన మరో వ్యాపారి తాలాసు ఈశ్వరరావు తనకు, తన కుటుంబ సభ్యులకు 4 సెంట్లు, 6 సెంట్లు భూమి ఉన్నట్లు కోర్టులో కేసులు వేసి వివాదాన్ని రాజేశారు. ఒకరికి క్లియరెన్స్ ఇచ్చిన రెవిన్యూ అధికారులు ఆ స్థలంలో ఎంతమంది పట్టాదారులున్నారో రికార్డులు పరిశీలించకుండా వదిలేయడంతో భూముల విషయంలో వివాదాలు జరుగుతున్నాయి. అధికారులు కూడా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## నేడు అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభం

* నగరంలో కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ * సూర్యమహల్ జంక్షన్‌లో వాజపేయి విగ్రహావిష్కరణ

**శ్రీకాకుళం, డిసెంబర్ 18 (వార్త):** శ్రీకాకుళం నగరంలో శుక్రవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు బీజేపీ ఆధ్వర్యంలో అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర కార్యక్రమం నిర్వహించనున్నామని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తెలిపారు. కొత్త రోడ్డు జంక్షన్ వద్ద యువమోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ప్రారంభం కానుందన్నారు. సూర్యమహల్ జంక్షన్ వద్ద భారతరత్న, పూర్వ ప్రధాని, స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల జిల్లా అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు పాల్గొంటారన్నారు.

## అభ్యుదయం సైకిల్ యాత్రకు విశేష స్పందన

* ఎక్కడికక్కడ స్వాగతం పలుకుతున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు
* నరసన్నపేట చేరుకున్న సైకిల్ యాత్ర * డ్రగ్స్‌రహిత సమాజం మన బాధ్యత * నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, డిసెంబర్ 18 (వార్త):** గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు గాను పోలీసు శాఖ నిర్వహిస్తున్న అభ్యుదయం సైకిల్ యాత్రకు జిల్లాలో అపూర్వ స్వాగతం లభిస్తోంది. అడుగడుగునా వారికి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆహ్వానం పలుకుతూ పుష్పగుచ్ఛాలు అందిస్తున్నారు. గురువారం మడపాం టోల్ ప్లాజా వద్దకు అభ్యుదయ సైకిల్ యాత్ర చేరుకుంది. ఈ క్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు, పలువురు ఎస్ఐలు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, స్థానిక విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ బృందంతో కలిసి వారు కూడా యాత్రలో పాల్గొని మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం దిశగా అడుగులు వేయాలన్నారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరి బాధ్యతని చెప్పారు. ఒక్కసారి సరదాగా మొదలయ్యే డ్రగ్స్ అలవాటు, జీవితాలను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుందని తెలిపారు. వీటిని అరికట్టడానికి విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సమాజం సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే వ్యసనానికి గురైన వారిని మార్చేందుకు డి-అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, విశాఖపట్నం రేంజ్ పరిధిలో ఇప్పటికే 244 మందికి చికిత్స అందించామని డీఎస్పీ లక్ష్మణరావు తెలిపారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారి వివరాలను పోలీసులకు అందించాలని కోరారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లను ఆవిష్కరించారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 22న అల్లిమెరకలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

**మందస, డిసెంబరు 18(వార్త):** మందస మండలంలోని మఖరజోల పంచాయతీ అల్లిమెరక గ్రామంలో ఈ నెల 22న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు అల్లిమెరక యువత, ప్రజలు తెలిపారు. జాతీయ గణత దినోత్సవం సందర్భంగా హైస్కూలు విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ముఖ్య అతిథిగా మిషన్ ఆయుష్మాన్ ఉద్ధానం వ్యవస్థాపకుడు డాక్టర్ గొరకల గిరిబాబు(నెఫ్రాలజీ), గౌరవ అతిథులుగా మందస మండల విద్యాశాఖాధికారులు మఱ్రిపాటి లక్ష్మణరావు, మఱ్రిపాటి భాస్కరరావు హాజరవుతారని, న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు మజ్జి వైకుంఠరావు, సాలిన శ్రీహర్ష వ్యవహరిస్తారన్నారు. ప్రథమ బహుమతి రూ.5.116లు షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.4.116లు, షీల్డ్, తృతీయ బహుమతి రూ.3,116లు, షీల్డ్ ఉంటాయన్నారు. 6నుండి 10వ తరగతి వరకు హైస్కూల్ స్థాయి విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. తరగతికి ఒక్కరు చొప్పున గ్రూపుకి ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉండాలని, ఒక పాఠశాల నుండి లేదా గ్రామం నుండి ఎన్ని గ్రూపులైనా పాల్గొనవచ్చని, ఉదయం స్క్రీనింగ్ టెస్ట్, మధ్యాహ్నం క్విజ్ పోటీ ఉంటుందన్నారు. స్క్రీనింగ్ టెస్ట్ లో మాత్రమే గణితం ప్రశ్నలుంటాయని, క్విజ్ మాస్టర్లదే తుది నిర్ణయమని, తెలుగు, మైథాలజీ, ఇంగ్లీష్, జనరల్ సైన్స్, సోషల్ స్టడీస్, జీకే, కరెంట్ అఫైర్స్, ర్యాపిడ్ రౌండ్, ఫోటో రౌండ్ అంశాల మీద క్విజ్ పోటీ ఉంటుందన్నారు. పాల్గొనే విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కలదని, పి.లోకేశ్(9573221034), బి.కిరణ్(8008397870) సంప్రదించాలని కోరారు.



## స్వదేశీ వస్తువులనే వాడుదాం

**జి.సిగడాం, డిసెంబరు 18 (వార్త):** దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాలనే ధ్యేయంగా కృషి చేస్తూ ఇంటింటా స్వదేశీ వస్తువులనే వాడుదామని బీజేపీ మండల అధ్యక్షుడు పైల విష్ణుమూర్తి, ఎచ్చెర్ల ఏఎంసీ ఉపాధ్యక్షుడు బూరాడ వెంకటరమణ పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల, వివిధ విద్యా సంస్థలు, కిరాణా, పాన్ షాపుల వద్ద నిర్వహించిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంటింటి వెళ్లి స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో తయారు చేసిన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థని పటిష్ఠపరిచి దేశాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా నిర్మాణం దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. స్వదేశీ నినాదం కాదు మన జీవన విధానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, ముద్దాడ గౌరీశ్వరరావు, సాకేటి నాగరాజు, ముద్దాడ త్రినాధరావు, పాండూరి అప్పారావు, ఎస్ శంకర్, ఎన్ భాస్కరరావు, ఎం నాగరాజు, పోలిరాజు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ



**జి.సిగడాం, డిసెంబరు18 (వార్త):** మెట్టవలస గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాలుపంచుకోవడం తనకు ఆనందంగా ఉందన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన నిరూపించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కామోజుల అరుద్ర, ఎంపీటీసీ సభ్యురాలు బెవర విజయలక్ష్మి, జి.సిగడాం పీఏసీఎస్ చైర్మెన్ బెవర జగన్నాధరావు, సర్పంచ్ ప్రతినిధి కామోజుల సీతారాం, కూటమి అధ్యక్షులు పైల విష్ణుమూర్తి, కుమరాపు రవికుమార్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, బీజేపీ జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, టిడిపి సీనియర్ నాయకులు టంకాల మౌళీశ్వరరావు, బాతువ పీఏసీఎస్ చైర్మెన్ నక్క మురళీ, పీఏసీఎస్ పీఏసీఎస్ డైరెక్టర్ పడాల అప్పన్న మాష్టారు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం



**జి.సిగడాం, డిసెంబరు 18 (వార్త):** మఱ్రివలస గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులను సర్పంచ్ విక్రం కోటి బాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ పారిశుధ్య పనులను పంచాయితీ కార్యదర్శి ఝూన్సీ పర్యవేక్షించారు. పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగును, చెత్తను, రాళ్లను తొలగించి శుభ్రం చేశారు. దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వీధుల్లో రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారాలను తొలగించారు.

## సాగునీటికి ఢోకా లేనట్టే!

**జి.సిగడాం, డిసెంబరు 18 (వార్త):** రబీ పంటకు సాగునీటికి ఢోకా లేకుండా జలవనరుల శాఖ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని మడ్డువలస ఎంఆర్‌పీ ఏఈఈ రాజశేఖర్, పెంట గ్రామ నీటి వినియోగదారుల అసోసియేషన్ అధ్యక్షురాలు మీసాల విజయమ్మ తెలిపారు. మడ్డువలస కుడి ప్రధాన కాలువ ద్వారా రబీ సీజన్‌కు మండల పరిధిలో సుమారు 3 వేల ఎకరాలకు రైతులు సాగు చేసే వివిధ పంటలకు సాగు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి నెలఖరువరకు మూడు విడతులుగా సాగు నీరు విడుదల చేయనున్నట్లు వారు తెలిపారు. రైతులు పండించే అపరాలు, మొక్కజొన్న, ఆరుతడి పంటలు డాల్వా పంటలకు ఎంతగానో ఉపయోగకరమని అన్నారు. మడ్డువలస నీరు విడుదల చేయడంతో పెంట, నాగులవలస, సీతంపేట, గేదేలపేట, నిద్దాం, గొబ్బూరు తదితర గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## అలరించిన సహస్ర గళార్చన

**పలాస, డిసెంబరు 18 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగిన సౌందర్య లహరి, శివానందా లహరి సహస్ర గళార్చన దైవ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌందర్య లహరి, శివానంద లహరి స్తోత్రాలు ఆది శంకరాచార్యులు రచించిన ప్రసిద్ధ దైవిక గ్రంథాలని, ఇవి భక్తి, తంత్ర రహస్యాలు, మంత్ర శాస్త్రాలతో కూడినవని తెలిపారు. సహస్ర గళార్చన అంటే వీటిని 1000 సార్లు గానం చేసే దైవ కార్యక్రమమని చెప్పారు. ఇది ఆధ్యాత్మిక శక్తి ప్రసాదానికి ఉపయోగపడుతుందని చెప్పారు. సౌందర్య లహరి 103 శ్లోకాలతో దేవి పార్వతి సౌందర్యం, శక్తి రహస్యాలను కీర్తిస్తుందని, మొదటి 41 శ్లోకాలు ఆనంద లహరి (శివ-శక్తి తత్త్వం), తర్వాతివి సౌందర్య లహరి (దేవి రూప వర్ణన), శివానంద లహరి 100 శ్లోకాలతో శివుని స్తుతి చేస్తుందని, మోక్ష ప్రాప్తికి మార్గదర్శకమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, గురిటి సూర్యనారాయణ, దేశం నాయకులు లోడగల కామేష్, చంద్రశేఖర్ త్యాడి, వ్యాపారస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# ఘనంగా కేంద్ర మంత్రి
# రామ్మోహన్ జన్మదిన వేడుకలు

**✻ అభిమానాన్ని చాటుకున్న టీడీపీ శ్రేణులు**
**✻ సర్వమత ప్రార్థనలు, వాడవాడల వేడుకలు**
**✻ కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయంలోని వేడుకలో కీలక నేతలు**



**శ్రీకాకుళం, డిసెంబర్ 18 (వార్త):** కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 38వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న రామ్మోహన్ నాయుడుకు అయన అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ ఆప్యాయతను చాటుకున్నారు. ప్రధాని మోదీ తో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కీలక నేతలు వివిధ సామజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పార్లమెంట్ నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణులు, అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఆలయాలు, మసీదులు, చర్చిల్లో పూజలు, ప్రార్థనలు చేశారు. శ్రీకాకుళం 80 అడుగుల రహదారిలోని కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో పాటు నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఉన్నత శిఖరాలు అధిరోహించిన రామ్మోహన్ నాయుడు.. కేంద్ర మంత్రిగా తన సామర్థ్యాన్ని సమర్థవంతంగా ప్రదర్శిస్తున్నారని కితాబిచ్చారు. మన దేశ పౌర విమానయాన వ్యవస్థ.. ప్రపంచంలోనే మూడవ అత్యుత్తమ దేశీయ విమానయాన వ్యవస్థగా గుర్తింపు సాధించిందన్నారు. ఇవి ప్రామాణికంగా తీసుకునే.. 40 దేశాలు ఉండే ప్రతిష్టాత్మక ఏసియా ఫసిఫిక్ ఏవియేషన్ కాన్ఫరెన్స్‌కు చైర్మన్‌గా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఉడాన్ యాత్ర ద్వారా పది రూపాయలకే ఆహారం ఇప్పుడు విమానాశ్రయాలలో అందుబాటులో ఉంటోందని స్పష్టం చేశారు. రామ్మోహన్ నాయుడు.. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. శ్రీకాకుళం నగరంలోని అన్నా క్యాంటిన్‌లో గొండు శంకర్.. ఒకరోజు భోజన ఖర్చులు భరిస్తూ.. అక్కడి వారందరికీ ఉచితంగా భోజనాలను అందించారు.


### పార్లమెంట్‌లో రామ్మోహన్ జన్మదిన వేడుకలు

హస్తినలో రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినం కావడంతో కూటమి ఎంపీల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. సహచర ఎంపిల సమక్షంలో రామ్మోహన్ నాయుడు కేక్ కట్ చేశారు. ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రామ్మోహన్‌నకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంకితభావంతో ప్రజాసేవ చేస్తూ, యువ నాయకుడిగా జాతీయ రాజకీయాల్లో రామ్మోహన్ నాయుడు ప్రత్యేక ముద్ర వేయడం అభినందనీయమన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విమానయాన రంగ అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు దేశ కీర్తిని పెంచుతున్నాయని కొనియాడారు.

### ఏడు రోడ్ల జంక్షన్ వద్ద..

జిల్లా ఎన్టీఆర్, మోక్షజ్ఞ సేవా సంఘం ఆధ్వర్యంలో డేవిడ్ మాదారపు నేతృత్వంలో గురువారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు ఏడు రోడ్ల జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, శ్రీకాకుళం జిల్లా నందమూరి బాలకృష్ణ , మోక్షజ్ఞ ఫ్యాన్స్ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, జిల్లా ఎన్టీఆర్ ఎంఎస్ఎస్ టీమ్ అధ్యక్షులు మాదారాపు డేవిడ్, నాయకులు దుంగ భాస్కర్, బసవా నాని, అల్లు తారక్, గుమ్మా రఘురామ్, ప్రదీప్, సురేష్, మహేష్, భాస్కర్, రాజు, జగన్, గణేష్ సూరిబాబు, మోహన్, సింహాచలం, మణికంత, ఆది, సతీష్, దేవా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





### పలాసలో..

కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు గురువారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఢిల్లీ నుంచి గల్లీ వరకు ప్రజలు బాణి వాణి వినపించిన చిక్కోలు చిన్నోడు రాము అని కొనియాడారు. ప్రముఖ విప్లవ నటుడు నిర్మాత డైరెక్టర్ ఆర్ నారాయణ మూర్తి గురువారం పలాస శాసన సభ్యులు గౌతు శిరీషను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 24న పలాసలో 'యూనివర్సిటీ పేపర్ లీక్' మూవీ రివ్యూ షో ఉందని రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరికట్ల విఠల్, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాస్, టీడీపీ నాయకులు లోడగల కామేశ్వరరావు, గురిటీ సూర్యానారాయణ, దువ్వాడ శ్రీకాంత్, బడ్డ నాగరాజు, రవిశంకర్ గుప్తా, ఎం.నరేంద్ర, కొరికాన శంకర్, సప్ప నవీన్, వంకల కూర్మారావు, దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, దువ్వాడ శ్రీహర్ష, కుత్తుమ్ లక్ష్మణ్, సవర రాంబాబు, చంద్రశేఖర్ త్యాడి తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీశయన సాధికారిక కమిటీ మెంబర్ బి కృష్ణంరాజు సారథ్యంలో పండగ వాతావరణంలో గ్రామస్తుల మధ్యన గురువారం ఘనంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దువ్వాడ సంతోష్ కుమార్ నాయుడు, శ్రీ హర్ష, గ్రామం నుంచి బి తులసిరావు, నిమ్మడ బాబురావు, డిలేశ్వరరావు, నాయకురావు, సాహసమాను రామారావు, ప్రసాదు, నాని డ్వాక్రా మహిళలు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.






### నరసన్నపేటలో..

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీర్తి విశ్వవ్యాప్తమని బగ్గు రమణమూర్తి అన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, ఎర్రన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి మాట్లాడుతూ సిక్కోలు బిడ్డగా రామ్మోహన్ నాయుడు సాధిస్తున్న విజయాలు జిల్లా ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, నాలుగు మండలాల కూటమి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే గొట్టిపల్లి తపోవనంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

### పాతపట్నం నియోజకవర్గంలో..



పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు క్యాంపు కార్యాలయంలో గురువారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ మామిడి సాయిగణేష్ కేక్ కట్ చేశారు. అనంతరం పాతపట్నం పంచాయితీ ఆఫీస్ ఆవరణలో మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంజీఆర్ హెల్త్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీకాకుళం సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని, శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఎల్ఎన్‌పేట మండలంలోని కొవిలాం కాలనీలో, మోదుగువలస జంక్షన్ వద్ద, హిరమండలం మండల కేంద్రంలో రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రారంభించారు. అలాగే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ మామిడి సాయిగణేష్ పాల్గొన్నారు. అలాగే ఢిల్లీలోని అక్బర్ రోడ్‌లోని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## తెలుగు ప్రజల స్వరమై.. తెలుగుదేశానికి వరమై..

**✻ కేంద్రమంత్రి కింజరాపును కీర్తించిన తెలుగు తమ్ముళ్లు ✻ హరిపురంలో రామ్మోహన్ జన్మదిన వేడుకలు**



**మందస, డిసెంబరు 18(వార్త):** రాజకీయాల్లో కింజరాపు రామ్మోహన్నాయుడు చరిత్ర సష్టించారని తెలుగుదేశం నాయకులు అన్నారు. మందస మండలంలోని హరిపురంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు వారసునిగా శ్రీకాకుళం జిల్లా మంచి పేరు తీసుకువచ్చాన్నారు. అతి చిన్న వయస్సులోనే కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారన్నారు. తెలుగు ప్రజలు స్వరమై తెలుగుదేశానికి వరమై...సిక్కోలు నుదుట సూర్యుడిలా వెలుగొందుతున్న రామ్మోహనుడు మాటలతో మంత్రముగ్ధులను చేసే నాయకుడని, గత పన్నెండు ఏళ్ళలో ప్రతీ గ్రామానికి చేరువైన యువనేతని, ప్రతీ ఇంటి మనిషిగా సొంతమైన ఎర్రన్న వారసుడిగా తెలుగుజాతి గౌరవాన్ని జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన సారథి అని కొనియాడారు. దశదిశలా వ్యాప్తిస్తున్న రామ్మోహన్నాయుడు కీర్తి తండ్రికి తగ్గ తనయుడుగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారన్నారు. రాజకీయాల్లో యువత రాణిస్తోందనడానికి ఆయనే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికీ తినిపించారు. కింజరాపు రామ్మోహన్నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా మందస మండలంలోని హరిపురం-బాలిగాం జంక్షన్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం హరిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

**నరసన్నపేట, డిసెంబర్ 18 (వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలు మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని ఎంఈఓ ఉప్పాడ శాంతారావు సూచించారు. గురువారం నరసన్నపేట మండలం సుందరాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువు స్థాయి, అభ్యాస సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ, వర్క్‌బుక్‌లు, హోంవర్క్‌ను తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. బోధనా ప్రక్రియలో నాణ్యత పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి భోజన నాణ్యత, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## యువత ఆదర్శం కావాలి

**మెళియాపుట్టి, డిసెంబరు 18 (వార్త):** నేటి యువత పదిమందికి ఆదర్శం కావాలని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఆదర్శంగా చేసుకొని ముందుకు సాగాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ సాయి గణేష్ అన్నారు. శ్రీకాకుళం ఎంపీ కేంద్రమంత్రి పౌర విమానయాన శాఖ మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మెళియాపుట్టి మండలంలో గల మర్రిపాడు సి గ్రామంలో సర్పంచ్ రవ్వల అనురాధ, గణపతి రావుల నేతృత్వంలో గురువారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే రక్తదాన శిబిరాన్ని సైతం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవ్వల అనురాధ గణపతి రావు, పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్రావు, మండల దేశం పార్టీ అధ్యక్షులు నంబాల వెంకటరావు, పాతపట్నం ఎంసి ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, పూర్వపు ఏఎంసి ఉపాధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, బొచ్చు ప్రసాద్, గిరిజన సంఘ నాయకురాలు బైరిసింగి ధరణి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, దేశం పార్టీ అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి పౌర విమానయాన శాఖ మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గురువారం రాధా గోవిందస్వామి ఆలయంలో మొదటిగా పూజా కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, మండల దేశం పార్టీ అధ్యక్షులు నంబర్ల వెంకటరావు, పాతపట్నం ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, బొచ్చు ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, దేశం పార్టీ అభిమానులు, యువకులు, పాల్గొన్నారు.




## కొత్తూరులో రామ్మోహన్ జన్మదిన వేడుకలు

**కొత్తూరు, డిసెంబర్ 18 (వార్త):** కొత్తూరు మండల కేంద్రంలో కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినాన్ని మండల నాయకులు లోతుగడ్డ తులసి వరప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తులసి వరప్రసాద్ రావు మాట్లాడుతూ సిక్కోలు జిల్లాకి గర్వకారణమైన నాయకుడు రామ్మోహన్‌నాయుడని తెలిపారు. కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు రామ్మోహన్ నాయుడు

**పలాస, డిసెంబరు 18 (వార్త):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తండ్రికి తగ్గ తనయుడని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, నియోజకవర్గ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి నాయకులు, పట్టణ టిడిపి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## పలాసలో స్మారక టెన్నికాయిట్ ఓపెన్ టోర్నమెంట్

**పలాస, డిసెంబరు 18 (వార్త):** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్గీయ సురేష్ రెడ్డి స్మారక్ టెన్నికాయిట్ ఓపెన్ టోర్నమెంట్ గురువారం నిర్వహించారు. డబుల్స్ లో బాలుర విభాగంలో విన్నర్స్‌గా సిహెచ్. తారకేశ్వరరావు, కె. ప్రవీణ్ కుమార్, రన్నర్స్‌గా ఎల్. దిలీప్, బి. సిద్ధార్థ, థర్డ్ ప్లేస్ ఎం. దామోదరం, ఎం. మణికంఠ, బాలికల విభాగంలో విన్నర్స్ గా కె.ఇందు, టీ లావణ్య, రన్నర్స్‌గా ఎం. ప్రియదర్శిని, కె. కావ్య, థర్డ్ ప్లేస్‌లో కె. జ్యోతిక, వై. మాధవి నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి రవికుమార్, వ్యాపారవేత్త మల్లా భద్రయ్య, జిల్లా టెన్నికాయిట్ సాంగ్ అధ్యక్షుడు మల్లా సంతోష్ కుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పి.తవిటయ్య, పి.సునీత, కే. రామారావు, షేక్ మహమ్మద్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## కొనసాగుతున్న ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు



**పలాస, డిసెంబరు 18 (వార్త):** విద్యాశాఖ ఆధ్వర్యంలో పలాస రైల్వే క్రీడా మైదానంలో డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. గురువారం సీఐ రామకృష్ణ మైదానంలో ఉపాధ్యాయులతో పరిచయం చేసుకున్నారు. వివిధ మండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. శుక్రవారం పోటీలు ముగియనున్నాయి. న్యాయ నిర్ణేతలుగా పి.తవిటయ్య, తోటారావు, సిహెచ్.పద్మలోచనం, ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్, పి.గజేంద్ర, రవికాంత్, గణేష్, ప్రకాశ్ తదితరులు వ్యవహరించారు.

## యువతకు స్పోర్ట్స్ మెటీరియల్ కిట్స్ పంపిణీ



**పలాస, డిసెంబరు 18 (వార్త):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడలు మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ వారి సౌజన్యంతో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చేతులు మీదుగా గురువారం అందజేశారు. శ్రీ వేణుగోపాల స్వామి యువజన సంఘం చిన్నబాడం, శ్రీరామ యువజన సేవా సంఘం అక్కుపల్లి, శ్రీ గణేష్ యువజన సంఘం బాలిగాం యువజన సంఘాలు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయడమైంది. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ మెటీరియల్స్ అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరకట్ల విఠల్, టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, ఆయా మండల అధ్యక్షులు మేరా యువ భారత్ కాశీబుగ్గ వాలంటీర్ ముగడ గిరి, అరుగుల దిలీప్ కుమార్, మట్ట ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## గ్రిగ్స్ మీట్‌లో విద్యార్థుల సత్తా




**పోలాకి, డిసెంబరు 18 (వార్త):** నరసన్నపేట నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ మీట్‌లో పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో మెరిసి పాఠశాలకే గర్వకారణంగా నిలిచారు. మబుగాం పాఠశాల వేదికగా ఈనెల 11 నుంచి 13 వరకు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో విద్యార్థులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. సీనియర్ గర్ల్స్ విభాగంలో వాలీబాల్, బాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలవడంతో పాటు జావలిన్ త్రోలో ద్వితీయ స్థానం, ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ, తృతీయ స్థానాలు, హైజంప్‌లో తృతీయ స్థానం సాధించి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపజేశారు. జూనియర్ గర్ల్స్ విభాగంలో టెన్నికాయిట్‌లో రన్నర్స్‌గా నిలవడంతో పాటు ట్రిపుల్ జంప్‌లో ప్రథమ, తృతీయ స్థానాలు, హైజంప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు, జావలిన్ త్రోలో ద్వితీయ స్థానం, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించి ప్రశంసలు అందుకున్నారు. జూనియర్ బాయ్స్ విభాగంలో లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, ట్రిపుల్ జంప్‌లో తృతీయ స్థానం సాధించి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, నిరంతర సాధన వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎలమంచిలిలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రారంభం

**జలుమూరు, డిసెంబరు 18 (వార్త):** జలుమూరు మండలం ఎలమంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఎంపీపీ వాన గోపి గురువారం ప్రారంభించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎంవీఆర్ఎస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇటీవల పాఠశాల స్థాయిలో సైన్స్ ఫెయిర్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఆ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక చేశామని చెప్పారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణా భావనను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని ఎంఈఓలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలాస ఎమ్మెల్యేను కలిసిన సినీ నటుడు నారాయణమూర్తి



**పలాస, డిసెంబరు 18 (వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రాత్రి కలిశారు. తాను నటించి నిర్మించిన "యూనివర్సిటీ పేపర్ లీక్ " మూవీ రివ్యూ షో కి రావాలని నారాయణ మూర్తి ఎమ్మెల్యే శిరీషను ఆహ్వానించారు. అందుకు ఎమ్మెల్యే శిరీష సానుకూలంగా స్పందించారు. ఈనెల 24 న పలాసలో ప్రదర్శించ నున్న షోకి తప్పకుండా హాజరు అవుతానని చెప్పారు.

## కిడ్నీ వ్యాధితో మహిళ మృతి



**పలాస, డిసెంబరు 18 (వార్త):** కిడ్నీ వ్యాధితో బందాపు సాయమ్మ (58) గురువారం వేకువ జామున మృతి చెందారు. ఆమె కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి గ్రామంలో గల ఆమె స్వగృహంలో మృతి చెందారు. ఆమె మృతి పట్ల రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ యాదవ్, స్థానిక సీనియర్ తెదేపా నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ తదితరులు సాయమ్మ మృతి పట్ల తమ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

## పారిశుధ్య కార్మికుడి దహన సంస్కారాలకు సాయం



**పలాస, డిసెంబరు 18 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో వున్న పారిశుధ్య విభాగములో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుడు పరిడాల రాజు చనిపోయినందున వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలు నిమిత్తం పలాస మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు సమక్షంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు చేతులు మీదుగా 15000 చెక్‌ని గురువారం మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 20న మందసలో హిందూ సమ్మేళనం

**మందస, డిసెంబరు 18(వార్త):** మందస పట్టణంలో ఈ నెల 20న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు మందస ఉపమండలం కార్య నిర్వాహణ సమితి ప్రతినిధులు చెప్పారు. సాయంత్రం 4గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం ఉపన్యాసాలు ఉంటున్నాయన్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త కిల్లంశెట్టి నరేష్, విశిష్ట అతిథిగా పారిశ్రామికవేత్త ఇప్పిలి కేశవరావు(చిట్టి), మహిళా వక్తలుగా మద్ది లక్ష్మి, రస్మితకుమారి ఆచార్జ్యో, ప్రధాన వక్తగా విభాగ్ సంపర్క్ ప్రముఖ్ కిషోర్ కుమార్ పాత్రో హాజరవుతారన్నారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## 20న కాశీబుగ్గలో మెగా జాబ్ మేళా

**పలాస, డిసెంబర్ 18(వార్త):** స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని సాయిశిరీష డిగ్రీ కళాశాలలో ఈనెల 20న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ప్రముఖ కంపెనీలు పాల్గొని 600 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసు కుంటారని చెప్పారు. విద్యార్హతలను బట్టి ఆకర్షణీయమైన వేతనాన్ని అంది స్తున్నట్లు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగులు కంపెనీల చుట్టూ ఇంటర్వ్యూలకు తిరిగే అవసరం లేకుండా ఆయా కంపెనీలనే నిరుద్యోగుల వద్దకు తీసుకువచ్చి ఇంటర్వ్యూలు చేస్తున్నారన్నారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారు కమాండ్ కంట్రోల్ రూమ్ 6301046329, 63010 45132 నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## ప్రైవేట్ పనుల కోసం పబ్లిక్ కొళాయి

**పలాస, డిసెంబరు 18(వార్త):** ప్రజల దాహార్తిని తీర్చడానికి కాశీబుగ్గ నెహ్రూ నగర్‌లో మున్సిపల్ అధికారులు పవర్ బోర్ ను ఏర్పాటు చేశారు. అయితే అక్కడ ఉన్న పవర్ బోర్‌ను కొంతమంది వ్యాపారులు తమ ప్రైవేట్ అవసరాల కోసం నిత్యం వినియోగించుకుంటున్నారు. ఆ ప్రాంతంలో నిర్మించిన భవన నిర్మాణానికి, ప్రజలకు సరఫరా చేసే పవర్ బోర్ నీరును అప్పనంగా వాడుకుంటున్నారు. ప్రజల కనీస అవసరాలకు వాడుకలకు తాగటానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి పవర్ బోర్ నిర్మిస్తే ప్రైవేట్ వ్యక్తులు తమ సొంత భవన నిర్మాణాలకు వాడుకోవడంపై స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. భవన నిర్మాణదారుడు సంబంధిత భవన నిర్మాణ యజమాని ప్రభుత్వ పవర్ బోర్ విద్యుత్తును ఆన్ చేసి వదిలేయడంతో ట్యాంక్ నిండిపోయి వేలాది గ్యాలన్‌ల తాగునీరు సుమారు మూడు గంటలపాటు వృధాగా పోయింది. వృధాగా పోతూ ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు





దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన తక్షణమే స్పందించి సిబ్బందిని పవర్ బోర్ ఉన్న ప్రాంతానికి వెళ్లి వ్యాపారిని హెచ్చరించినట్లు తెలిసింది. మరోసారి నిర్మాణాలకు మునిసిపల్ తాగునీటిని పవర్ బోర్ విద్యుత్తును తమ సొంత అవసరాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ వ్యాపారికి హెచ్చరించారు.

## విద్యార్థులు పోటీతత్వంతో ముందుకు సాగాలి

**మెళియాపుట్టి, డిసెంబరు 18 (వార్త):** విద్యార్థులు విద్యార్జన సమయంలో విద్యతోపాటు క్రీడలు ఇతర అంశాల్లో పోటీతత్వాన్ని పెంపొందించుకొని ముందుకు సాగి పది మందికి ఆదర్శంగా నిలవాలని మండల విద్యాశాఖధికారులు సవర దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభం అన్నారు. చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఎంఈఓలు దేవేందర్ రావు, పద్మనాభంలు ప్రారంభించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో గ్రూపు, వ్యక్తిగత, ఉపాధ్యాయ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గ్రూపు విభాగంలో సస్టైనబుల్ అగ్రికల్చర్, వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్, సోలార్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ డైనమిక్ మొబైల్ ఛార్జింగ్, రిక్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగ్, హెల్త్ అండ్ హైజిన్, వాటర్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్మెంట్ విభాగాల్లో నిర్వహించిన జడ్పీహెచ్ చాపర ఫార్మర్స్, సేఫ్టీ యాక్టింగ్, సోలార్ ఎనర్జీ, యాంగిల్ విత్ నేమ్స్, జడ్.పి.హెచ్ కోసమాల సోలార్ ఎనర్జీ, జడ్పీహెచ్ పి ఎల్ పురం డైనమో మొబైల్ ఛార్జింగ్, జడ్పీహెచ్ జాడుపల్లి టర్నింగ్ ట్రాష్ ఇన్ టూ ఎలక్ట్రిసిటీ అండ్ క్లీన్ ఎయిర్, నేల బొంతు ఆశ్రమం పాఠశాల స్ప్రింగ్ లింకర్ మెథడ్, వ్యక్తిగత విభాగాలలో బీ సర్ఫేస్బుల్ అగ్రికల్చర్ ట్రాన్సిటేషన్ – జి టి డబ్ల్యూ కేజీబీవీ మెళియాపుట్టి, గ్రీన్ ఎనర్జీ జడ్పిహెచ్ఎస్ పెద్ద పద్మాపురం, ఉపాధ్యాయుల ఇండివిజువల్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ మెళియాపుట్టి సెలెక్ట్



అయ్యాయని తెలియజేస్తూనే, శుక్రవారం జిల్లా స్థాయిలో గురజాడ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పాల్గొంటాయన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు సుమారు 500 మంది వరకు పాల్గొనగా 45 మంది విద్యార్థులు 31 రకాల ప్రాజెక్టులు ప్రదర్శనకు ఉంచారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వ్యాసగీత, ఎగ్జిబిషన్ ప్రాజెక్టు సెలక్షన్ కమిటీ జడ్జిలుగా పి.ఏ రామానందం, వై.కృష్ణ కుమారి, బి. ప్రతాప్ కుమార్ వ్యవహరించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు సంధానకర్తగా వ్యవహరించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్టీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్రం ఆమోదం

**శ్రీకాకుళం, డిసెంబర్ 18 (వార్త):** రాష్ట్ర రైతులకు మేలు చేసే కీలక నిర్ణయంగా పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలి పింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పప్పు రైతులకు గిట్టుబాటు ధర లభించ నుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వంతో చేసిన సమన్వయ ప్రయత్నాల ఫలితంగా ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుందని కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రి అచ్చెన్నాయుడుకి రాసిన లేఖ ద్వారా స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నా యుడు కేంద్రానికి పంపిన లేఖ ఆధారంగా, ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీస మద్దతు ధర వద్ద 1,16,690 మెట్రిక్ టన్నుల కందులు (తూర్పు), 903 మెట్రిక్ టన్నుల పెసలు (మూంగ్) మరియు 28,440 మెట్రిక్ టన్నుల మినుములు (ఉరద్) కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి శివరాజ్ లేఖలో పేర్కొన్నారు. ఈ నిర్ణయం పూర్తిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేసిన నిరంతర ప్రయత్నాల వల్లే సాధ్యమైందని కేంద్ర మంత్రి ప్రశంసించారు. దీని ద్వారా రాష్ట్రంలోని కందులు, పెసలు, మినుములు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు, తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సిన పరిస్థితి నుంచి వారు తప్పించు కోగలుగుతారని పేర్కొన్నారు. రైతులకు కనీస మద్దతు ధర భరోసా కల్పించే దుకు, అవసరమైనప్పుడు మార్కెట్‌లో జోక్యం చేసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతులకు గణనీయమైన మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### రైతుల ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయి: మంత్రి అచ్చెన్నాయుడు

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పప్పు రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పప్పుదినుసుల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన చేపట్టి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం
శుక్రవారం 19 డిసెంబరు 2025

# ఉపాధ్యాయులతో ఎంఈఓల సమీక్ష

**జలుమూరు, డిసెంబర్ 18 (వార్త):** విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు నిర్దేశించిన కార్యక్రమాలను సమగ్రంగా, సమయపాలనతో పూర్తి చేయాలని ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎంవీఆర్ఎస్ ప్రసాదరావు సూచించారు. బుధవారం జలుమూరు మండలం శ్రీముఖలింగంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలకు సంబంధించిన ప్రతి ఒక్క సమాచారాన్ని తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలని ఎంఈఓలు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం తగదని, విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. సమావేశంలో పాఠశాలల పనితీరు, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై చర్చించారు. ఉపాధ్యాయులు విద్యాశాఖ సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓలు కోరారు.





## గరిమెళ్ల రచనలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**పోలాకి, డిసెంబర్ 18 (వార్త):** స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ రచయిత గరిమెళ్ల సత్యనారాయణ రచనలను పాఠ్యాంశాల్లో చేర్చాలని గరిమెళ్ల ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు కోరారు. గురువారం గరిమెళ్ల సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా పోలాకి మండలం ప్రియ అగ్రహారం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాడాన రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గరిమెళ్ల సత్యనారాయణ చేసిన సేవలు, ఆయన రచనల ద్వారా ప్రజల్లో జాతీయ భావాన్ని రగిలించిన తీరు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. వాటిని పాఠ్యాంశాల్లో చేర్చితే విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక చైతన్యం పెరుగుతాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వరరావు మాట్లాడుతూ గరిమెళ్ల సత్యనారాయణ చేసిన త్యాగాలు, సాహిత్య సేవలను నేటి తరం విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని గరిమెళ్లకు ఘనంగా నివాళులు అర్పించారు.

## వినియోగదారుల హక్కులు సద్వినియోగం చేసుకోవాలి



**సోంపేట, డిసెంబరు 18 (వార్త):** వినియోగదారులు తమ హక్కులను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సింహాచలం నాయుడు పేర్కొన్నారు. కళాశాలలో గురువారం వినియోగదారుల హక్కుల వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కూడా వినియోగదారులేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి చట్ట ప్రకారం సంక్రమించిన హక్కులు తప్పనిసరిగా వినియోగించుకోవచ్చని అన్నారు. ఎక్కడ రాజీ పడవలసిన అవసరం లేదని అన్నారు. విద్యార్థులు వీటి గురించి తల్లిదండ్రులకు ఇతరులకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వినియోగదారుల క్లబ్ కన్వీనర్ జే పాపారావు కో కన్వీనర్ విష్ణుమూర్తి అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంధుల సంఘానికి రూ.35 వేల విరాళం



**నరసన్నపేట, డిసెంబర్ 18 (వార్త):** నరసన్నపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా సేకరించిన విరాళాల రూపంలో మొత్తం రూ.35 వేలును జిల్లా అంధుల సంఘ ప్రతినిధులకు అందజేశారు. ఈ విరాళాల సేకరణలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్య ప్రతినిధులు కూడా భాగస్వాములయ్యారని పాఠశాల యాజమాన్య ప్రతినిధి ఆరంగి గోవింద బాబు తెలిపారు. సమాజ సేవలో చిన్న వయస్సులోనే విద్యార్థులు చూపిన బాధ్యతాభావం ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల మానవత్వ భావనను ప్రతిబింబించే ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## అటల్ మోదీ పోస్టర్ ఆవిష్కరణ



**ఇచ్ఛాపురం,డిసెంబరు 18(వార్త):** స్థానిక వీకేపీ ఫంక్షన్ హాల్‌లో అటల్ మోడీ సుపరిపాలన బస్సు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కోశాధికారి వల్లంపాటి కృష్ణ ప్రసాద్, అర్బన్ అధ్యక్షులు సాలిన ఢిల్లీ, భాస్కర్ రెడ్డి, శంకరన్నారాయణ, మార్కండేయ, ధర్మరాజు, వాసు రెడ్డి, కాళీ, సిమ్మయ్య, కిరణ్ దాస్, శ్రీను, ధర్మయ్య, మోహన్ రావు, రేణు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌తో అన్వేష్ భేటీ

**ఇచ్ఛాపురం, డిసెంబరు18(వార్త):**వైఎస్ఆర్ సిపి గుంటూరులో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ సమరభేరిలో గవర్నర్ కు అందజేసే కార్యక్రమంలో భాగంగా స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డా.ప్రత్తి అన్వేష్ (ఇచ్ఛాపురం) పాల్గొన్నారు. వై ఎస్ ఆర్ సి పి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలుసుకొని క్రిస్టియన్ సామాజిక వర్గంలో ఉన్న పరిస్థితులు వివరించినట్లు చెప్పారు.



# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేగంగా ఇచ్చేందుకు 'ఆర్‌పీబీఎస్'

* 20 రోజుల్లోనే పింఛను ప్రయోజనాలు
* ప్రిన్సిపల్ అకౌంట్స్ జనరల్ శాంతి ప్రియ

**శ్రీకాకుళం, డిసెంబర్ 18 (వార్త):** పదవీ విరమణ చేసిన 20 రోజుల్లోనే పింఛను ప్రయోజనాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన 'పెన్షన్ అదాలత్'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ అదాలత్‌లు నిర్వహిస్తూ పింఛనుదారుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నది పదో కార్యక్రమమని ఆమె చెప్పారు. పెన్షన్ కేసులను క్షేత్రస్థాయిలోనే పరిశీలించి, ప్రతి కేసును వ్యక్తిగతంగా విచారించి అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేగంగా ఇచ్చేందుకు 'ఆర్‌పీబీఎస్' అనే నూతన వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. పింఛను ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మార్చామని, పెన్షనర్లు తమ డాక్యుమెంటేషన్‌ను స్వయంగా ఆన్‌లైన్ చేసుకునే సౌకర్యం కల్పించామని శాంతి ప్రియ వివరించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ మంజూరు పత్రాలను త్వరలోనే ఎలక్ట్రానిక్ పద్ధతిలో అందించనున్నట్లు తెలిపారు. చాలామంది పదవీ విరమణ తర్వాత ప్రతిపాదనలు పంపడం వల్ల ప్రయోజనాలు అందడంలో జాప్యం జరుగుతోందని,. దీనిని నివారించేందుకు ఈ నెల నుంచే కొన్ని విభాగాల ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పెన్షన్ చెల్లింపు ఆర్డర్ మంజూరు పత్రాలను ఆన్‌లైన్ ద్వారానే అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక వీడియోను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు ఆమె వెల్లడించారు. ప్రభుత్వ వ్యయ నిర్వహణలో డ్రాయింగ్, డిస్బర్సింగ్ ఆఫీసర్లు (డీడీఓలు) మొదటి వరుస జవాబుదారీతనం కలిగి ఉంటారని శాంతి ప్రియ గుర్తుచేశారు. విలేకర్ల సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ ఎన్.మోహనరావు, డిప్యూటీ ఎకౌంట్ జనరల్ కుషాల్ కార్తీక్ కూడా ఉన్నారు.

## పింఛను సమస్యల పరిష్కారానికే అదాలత్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి జీపీఎఫ్ – పెన్షన్ అదాలత్ ఎంతో దోహదపడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ఏజీ కార్యాలయం సంయుక్తంగా ఏర్పాటు






చేసిన అదాలత్‌ను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అపరిష్కృతంగా ఉన్న కేసులను పరిష్కరించేందుకు రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయమే నేరుగా ఉద్యోగుల చెంతకు రావడం సంతోషదాయకమన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళంలో ఇది పదో అదాలత్ అని పేర్కొన్నారు. ప్రతి కేసును వ్యక్తిగతంగా పరిశీలించి సమస్యలను క్లియర్ చేస్తున్నామని, ఉద్యోగుల ప్రయోజనం కోసం మొత్తం ప్రక్రియను డిజిటలైజేషన్ చేస్తున్నట్లు వెల్లడించారు. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ మంజూరు పత్రాలను త్వరలోనే ఎలక్ట్రానిక్ పద్ధతిలో అందించనున్నట్లు శాంతి ప్రియ ప్రకటించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేగంగా ఇచ్చేందుకు 'ఆర్‌పీబీఎస్' అనే వ్యవస్థను తీసుకొచ్చామని, 20 రోజుల్లోనే ప్రయోజనాలు కల్పించాలన్నది తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. చాలామంది పదవీ విరమణ వరకు వేచి చూసి ప్రతిపాదనలు పంపుతున్నారు, దీనివల్ల జాప్యం జరుగుతోంది. పదవీ విరమణకు మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల నుంచే కొన్ని విభాగాలకు ఎలక్ట్రానిక్ పెన్షన్ చెల్లింపు ఆర్డర్ పత్రాలను డిజిటల్‌గా అందజేస్తామని ఆమె వివరించారు. నామినేషన్ పత్రాలను సరిగ్గా పూరించకపోవడం వల్ల కూడా జాప్యం జరుగుతోందని, ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై అవగాహన కోసం రూపొందించిన వీడియోను ఉద్యోగులు వీక్షించాలని సూచించారు. ప్రభుత్వ వ్యయ నిర్వహణలో డ్రాయింగ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లు (డీడీఓలు) మొదటి వరుస జవాబుదారీతనం కలిగి ఉండాలని, ట్రెజరీలకు, ఏజీ కార్యాలయానికి మధ్య వారు కీలక వారధిగా ఉండాలని శాంతి ప్రియ సూచించారు. డీడీఓల అవగాహన కోసం 'గ్రాస్‌రూట్ స్థాయిలో అకౌంటింగ్‌ను బలోపేతం చేయడం' అనే ప్రత్యేక బుక్‌లెట్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురికి పెన్షన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ ఎన్.మోహనరావు, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎస్. కుషల్ కార్తిక్, సీనియర్ అకౌంట్స్ అధికారులు ఎస్. బాలాజీ, టి. విజయ్ కుమార్, చంద్రశేఖర్, జి. రాజశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణ మూర్తి, జెడ్పీ సీఈఓ సత్యనారాయణ, ట్రెజరీస్ డిడి మోహనరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 30న తపాలా అదాలత్

**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):**శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని తపాలా వినియోగదారుల వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న ఉదయం 10 గంటలకు 'తపాలా అదాలత్' నిర్వహించనున్నట్లు తపాలా శాఖ సూపరింటెండెంట్ వి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని రెల్ల వీధి, ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. తపాలా సేవలకు సంబంధించి ఏవైనా వ్యక్తిగత సమస్యలు ఉన్నవారు ఈ నెల 29వ తేదీలోపు తమ దరఖాస్తులను "తపాలా అదాలత్" అనే శీర్షికతో 'వి.హరిబాబు, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, శ్రీకాకుళం డివిజన్, శ్రీకాకుళం–532001' అనే చిరునామాకు పంపాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. బాధితులు అదాలత్ రోజున వ్యక్తిగతంగా హాజరై కూడా ఫిర్యాదులు అందజేయవచ్చని, అయితే ఆర్థిక అవకతవకలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులు స్వీకరించబడబోవని ఆయన పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి



**శ్రీకాకుళం, డిసెంబర్ 18 (వార్త):** ప్రభుత్వ నూతన వైద్య కళాశాలలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) విధానాన్ని అమలు చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా ప్రమాదకరమైనదని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే సాయికుమార్ అన్నారు. గురువారం శ్రీకాకుళంలో రామలక్ష్మణ జంక్షన్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ ప్రైవేటీకరణ విధానం విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద మధ్య తరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుందన్నారు. రాష్ట్రంలోని పది నూతన ప్రభుత్వ వైద్య కళాశాలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నెంబర్ 590 ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అన్నాజీ, వసంతరావు, ఏఐవైఎఫ్ నాయకులు వై.వేణు, మహేష్, కిషోర్, రామోజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## అమరులైన విప్లవ వీరులకు నివాళి



**పలాస, డిసెంబరు 18 (వార్త):** భారత స్వతంత్ర పోరాటంలో అమరులైన విప్లవ వీరులు కామ్రేడ్ అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్, రాజేంద్రనాథ్ లహరిలను స్మరించుకుంటూ దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పిడియం) సంస్మరణ సభను పలాస మండలంలోని మాకనపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సభకు శ్రీకాకుళం జిల్లా దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమ జిల్లా కార్యదర్శి సాలిన వీరాస్వామి అధ్యక్షత వహించి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అనేకమంది వీరుల చరిత్రను వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉందని, వారి స్ఫూర్తితో నిజమైన స్వాతంత్రాన్ని సాధించుకోవాలని అన్నారు. పిడియం రాష్ట్ర బాధ్యులు వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో కామ్రేడ్స్ అశ్వాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, రాజేంద్రనాథ్ లహరి, రోషన్ సింగ్ లాంటి వేలాది మంది వీరులు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రాణ త్యాగాలు చేసిన ఫలితమే అధికార మార్పిడి అని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం కావాలని, ఆనాటి దేశభక్తులు పోరాడి ప్రాణాలర్పించారన్నారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను దేశ ప్రజల దృష్టి నుంచి మళ్లించి మేమే దేశభక్తులుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నా ఆర్ఎస్ఎస్‌ను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వంకల మాధవరావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టులపైన కమ్యూనిస్టు భావజాలంపైన నేడు బిజెపి నాయకుల దాడులకు వ్యతిరేకంగా విశాల ఐక్య సంఘటన ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని, బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. అరసం నాయకులు చింతాడ కృష్ణారావు, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కోత ధర్మారావు, ప్రగతశీల కార్మిక సమైక్య జిల్లా బాధ్యులు మద్దిల ధర్మారావు, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రావు, రైతు సంఘం బాధ్యులు అజయ్, అమరుల బంధుమిత్రుల సంఘం జిల్లా బాధ్యులు కోదండరావ్, మధ్యల రామారావు లిబరేషన్, ప్రజా కళామండలి చిరంజీవి, కొమ్మెర వాసు కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్, ప్రజా కళాకారులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పిడియం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు, కమిటీ సభ్యులు లక్ష్మను, దుర్యోధన, గంగయ్య బాలరాజు ఎర్రయ్య ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఫోన్ల పంపిణీ

**మందస, డిసెంబర్ 18(వార్త):** అంగన్వాడీ చిన్నారులు జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కంప్యూటర్ లకు అనుసంధానం చేసి 5 జీ మొబైళ్లను అందించడం జరిగిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం పలాస టిడిపి కార్యాలయంలో 382 మంది ప్రభుత్వం మంజూరు చేసిన 5 జీ మొబైల్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. పిల్లల భవిష్యత్తు అంగన్వాడి కేంద్రాల నుంచే ప్రారంభమవుతుందన్నారు. చిన్నారులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత అభివృద్ధి చేసి సేవలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుసంధానంగా అందించిన ఈ 5జీ మొబైళ్లు అంగన్వాడి కార్యకర్తల పనితీరును మరింత సమర్థవంతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస, మందస సీడీపీఓలు, సంబంధిత అధికారులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**ఆమదాలవలస, డిసెంబర్ 18(వార్త):** గోపీనగరంలో నివసిస్తున్న బొడ్డేపల్లి షణ్ముఖ సోదరి తమ్మినేని పార్వతి కి బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తం ఆర్థికసాయం చేయాలని ఎమ్మెల్యే కూన రవి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం కోసం దరఖాస్తు చేయించి ఆరు లక్షల రూపాయలు మంజూరు చేసేలా చర్యలు చేపట్టారు. ఈ చెక్కును ఎమ్మెల్యే కూన రవి బొడ్డేపల్లి షన్ముఖ సోదరికి అందజేశారు.

## 2549 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):**రబీ 2025-26కి సంబం ధించిన మొక్కజొన్న, వరి, ఇతర పంటలకు అవసరమైన యూరియాను జిల్లాకు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి కోరాడ త్రినాధ స్వామి తెలిపారు. పంట విస్తీర్ణాన్ని బట్టి మండలాల్లోని రైతు సేవా కేంద్రాలు (ఆర్బీకేలు), పి.ఏ.సి.ఎస్/డి.సి.ఎం.ఎస్ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు యూరియాను సజావుగా సరఫరా చేయడం జరుగుతుందని ఆయన పేర్కొ న్నారు. 2549 మెట్రిక్ టన్నులు యూరియా జిల్లాకు వచ్చినందున,ప్రస్తుతం రీటైల్ కేంద్రాలలో 2700 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు అధి కారులు వెల్లడించారు. రైతులు తమకు దగ్గరలోని రైతు సేవా కేంద్రాలు, పి.ఏ.సి.ఎస్/డి.సి.ఎం.ఎస్, మరియు ప్రైవేటు దుకాణాలను సంప్రదించి యూరియాను పొందవచ్చని సూచించారు.

## 20న జెడ్పీ సర్వసభ్య సమావేశం

**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):** జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ డి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని జిల్లా పరిషత్ నూతన సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

## నిరుద్యోగ యువతకు బీఎస్ఎన్ఎల్ ఉచిత శిక్షణ

**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఉచిత టెలికాం నైపుణ్య శిక్షణ కోర్సులు ప్రారంభం కానున్నాయి. కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ చేపట్టిన 'ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన' కింద హైదరాబాద్ ఎర్రగడ్డలోని ప్రాంతీయ టెలికాం శిక్షణ కేంద్రంలో ఈ శిక్షణ ఇవ్వనున్నారు. వైర్‌లెస్ టెక్నీషియన్, బ్రాడ్‌బాండ్ టెక్నీషియన్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్, స్ప్లైసర్ విభాగాల్లో ఐటీఐ పూర్తి చేసిన వారికి, డిప్లొమా చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నారు. ఈ నెల 22 నుంచి తరగతులు ప్రారంభం కానుండగా.. ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబరు 19న ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల లోపు ఆధార్, పాన్ కార్డులు, విద్యార్హత పత్రాలతో హైదరాబాద్ లోని ఎర్రగడ్డ ఆర్టీసీ కార్యాలయంలో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ వి.వి.వి. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ముందు వచ్చిన వారికి ప్రాధాన్యం ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామని, శిక్షణ అనంతరం ఉద్యోగ నియామక సహాయం కూడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www.rttchyd.bsnl.co.in వెబ్‌సైట్‌ను చూడవచ్చని చెప్పారు.

## సామాజిక బాధ్యతతోనే దేశాభివృద్ధి

**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):**సమాజం సాధికారత పొందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు నిరుపేదలకు అండగా నిలవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు కోరారు. న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలో బ్యాంకులు, ఎన్జీవో ప్రతినిధులతో 'కార్పొరేట్ సామాజిక బాధ్యత'పై గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అందరి సహకారంతో సమాజంలో వెనుకబడిన వారికి సహాయపడదామన్నారు. సమాజంలో పెరుగుతున్న అసమానతలను తొలగించే క్రమంలో దివ్యాంగులకు, వృద్ధాశ్రమాలకు, నిరుపేద విద్యార్థులకు నిత్యవసరాలు, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం అందించడంలో బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుండాలని కార్యదర్శి సూచించారు. సంఘంలో నిజమైన అవసరం ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి అండగా నిలవడం గొప్ప సంస్కారమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఎన్జీవో ప్రతినిధులు బి. రమేష్, ఎస్. లక్ష్మయ్య, వి.వి. నరసింహమూర్తి, ఎన్. రాజశేఖర్, బి. మాధవి, టి. అప్పలనాయుడు, ప్రసాద్, మంతెన వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546